

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 8 ఫిబ్రవరి 2025 పేజీలు 10


# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## బాగా చదివి తల్లిదండ్రులకు -పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జీవితంలో ఉన్నత స్థాయికి ఏదగాలంటే లక్ష్యంను నిర్దేశించుకు నిబాగా కష్టపడి చదవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం గన్‌ఫౌండ్రిలోని మహబూబీయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ.ఓ.హైదరాబాద్‌వారు ,కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ళను పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లక్ష్యంను నిర్దేశించుకుని మిగతా 2లో

# అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలి

## అక్రమాలను ప్రోత్సహించే వారిపై చర్యలు తప్పవు

### టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలో జిహెచ్‌ఎమ్‌సి అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ లేకుండా అనుమతులు ఇస్తు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే బిల్డర్లు భారీ నిర్మాణాలతో సెల్లార్ల గుంతలు తీసి, సామాన్యుల ప్రాణాలను తీస్తున్నారని, ఇందుకు ఎల్బీనగర్‌లో రెండు రోజుల క్రితం జరిగిన సెల్లార్ గోడ కూలి ముగ్గురు మరణించిన సంఘటనే నిదర్శనమన్నారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో మధు యాష్కి గౌడ్ పర్యటించారు. వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లోని మల్లికార్జుననగర్ కాలనీలో పార్కును పరిశీలించారు. క్రిస్టియన్ కాలనీలో జరుగుతున్ననాలా నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం వెంకటరమణ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మధు యాష్కి గౌడ్ సహకారంతో పార్కు అభివృద్ధి, డ్రైనేజీ, రోడ్డు పనులుకు నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే కాలనీకి మధు యాష్కితో పాటు మంత్రి శ్రీధర్ బాబును పిలిపించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేస్తానని, ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి జితేందర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, అశోక్‌గౌడ్, సత్యనారాయణ, నాయకులు వేణుగోపాల్‌యాదవ్, సామ మహేశ్వర్‌రెడ్డి, శ్రీపాల్, జిట్టా సురేందర్‌రెడ్డి, వెంకటరమణ కాలనీ అధ్యక్షులు గుర్రం నవీన్‌కుమార్, కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులతో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్ లలో నెలకొన్న సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనులపై శుక్రవారం జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృాఎద్దే ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్‌ఎంసి అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈఈ దుర్గాప్రసాద్, డీఈలు ఆనంద్, విశాలాక్షి, ఏయీ జగదీష్, రషీద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో లిస్ట్ చేయబడిన మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో తాము లిస్టింగ్ చేయబడినట్లు వెల్లడిం చింది, ఇది సాంకేతిక రంగం లో అసాధార ణమైన వృఎద్ధి మరియు ఆధిప త్యాన్ని నొక్కి చెబుతూ కంపెనీ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలను వెల్లడించే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ యొక్క వృఎద్ధి పథంలో ఇది కొత్త అధ్యాయంగా నిలవటంతో పాటుగా సాంకేతిక రంగంలో దాని స్థానాన్ని బలోపేతం చేసే ఒక చోదక శక్తిగా ఉంటుంది. ఎన్ ఎస్ ఈ లో జాబితా చేయడం మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ కి ఒక చిరస్మరణీయ సందర్భం. ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత పట్ల మా బృఎందం యొక్క అచంచలమైన నిబద్ధతకు ధృఎవీకరణ అని మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ యొక్క గ్లోబల్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ జోసెఫ్ సుధీర్ తుమ్మ అన్నారు. ఈ విజయం కేవలం ఒక మైలురాయి కాదు; ఇది ఒక ఆధారం. సాంకేతిక రంగంలో సాధ్యమయ్యే సరిహద్దులను అధిగమించడానికి ఇది మా ఆధిక్యతకు తోడ్పడుతుంది. మా వృఎద్ధిని వేగవంతం చేయడానికి, మా పరిధిని విస్తరించడానికి మరియు మా వాటాదారులకు అసమానమైన విలువను అందించడానికి మేము ఇప్పుడు సిద్ధంగా ఉన్నాము. ఈ లిస్టింగ్ ఎం క్లౌడ్ కోసం అందించే అవకాశాలు మరియు అపూర్వమైన భవిష్యత్తు గురించి చాలా ఆసక్తిగా ఉన్నాము అని అన్నారు. సాంకేతిక ఆవిష్కరణలలో మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ముందంజలో ఉంది, ఇ-సర్వైలెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటి -ఆధారిత సేవలు ఐ టెస్ మరియు డ్రోన్ తయారీలో ప్రత్యేకత కలిగి ఉంది. కంపెనీ పోర్ట్ఫోలియోకు తమ ఇటీవల స్కానలిటిక్స్ జోడించినది. ఇది ఒక వీడియో మేనేజ్మెంట్ సిస్టమ్,అధునాఏ ఐ వీడియో విశ్లేషణలను అందించే వీడియో అనలిటిక్స్ ప్లాట్ఫారమ్ , ఇది ఇ-సర్వైలెన్స్ రంగంలో ఒక విప్లవం. ఈ స్వదేశీ వి ఎం ఎస్ ఉత్పత్తి మా మేక్ ఇన్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం కు మరింత దోహదపడుతుంది.విభిన్న రంగాలు మరియు భౌగోళిక ప్రాంతాలలో విస్తృఎతమైన నైపుణ్యం మరియు క్లయింట్లతో, మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్, జెన్ ఏ ఐ , డ్రోన్ల అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను పూర్తిగా ఉపయోగించుకోవడానికి వ్యాపారాలకు అధికారం ఇస్తుంది, సాంకేతిక రంగంలో భాగస్వామ్యాలు మరియు స్థాన బలాన్ని సులభతరం చేస్తుంది.ఎన్ ఎస్ ఈ లిస్టింగ్, మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్కు పెరిగిన విజిబిలిటీ మరియు విశ్వసనీయతను అందిస్తుంది, దీని వలన కంపెనీ జాతీయంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని మరింతగా విస్తృఎతం చేసుకోవడానికి, ఆవిష్కరణలు చేయడానికి మరియు బలోపేతం చేయడానికి వీలు కల్పిస్తుంది ఏ ఐ -ఆధారిత నిఘా జెన్ ఏ ఐ , డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సొల్యూషన్స్ మరియు డ్రోన్ టెక్నాలజీలో మార్గదర్శక పురోగతిపై దృఎష్టి సారించి, మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్వచించే వినూత్న పరిష్కారాలను అందిస్తూనే ఉంది.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**మొదటి పేజీ తరువాయి :** బాగా చదివితే ఏదైనా సాధించవచ్చని,ఉన్నత లక్ష్యంను నిర్దేశించుకుని కష్టపడి చదివినప్పుడే రాణించగలుగుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,పరీక్షల్ల మెరుగైన ఫలితాలు సాధించేందుకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు వారికి అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకుని, మెరుగైన ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో టర్నింగ్ పాయింట్ అని విద్యార్థులు బాగా చదివి విజయం సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ.వారు అందించిన 50 సైకిళ్ళను విద్యార్థినులకు పంపిణీ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్.సి. బోర్డు పరీక్షలకు ఇంకా 40 రోజులకుపైగా సమయం ఉన్నందున, విద్యార్థులు బాగా కష్టపడి చదవి ఉత్తీర్ణులు కావాలని,శారీరకంగా,మానసికంగా ధృఢంగా ఉండాలని,ప్రతి రోజు చదవడం,రాయడం చేయాలన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు అని,చదువుతోనే తాను ఈ స్థాయికి ఏదిగానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ. ఏ.జి.ఎం. సురేష్, ఏల్డీయం సుబ్రమణ్యం, డి.ఈ.ఓ.ఆర్. రోహిణి, హెడ్మాస్టర్ గిరిజ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ ఆమోదం తెలిపినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ పిడమర్తి రవి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ కాలనీ కూకట్పల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వర్గీకరణ ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. మాదిగ యూత్ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ జేఏసీ కార్యక్రమానికి అయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వస్తేనే విజయోత్సవ ర్యాలీ చేసుకున్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు పరుస్తూ అసెంబ్లీలో ప్రకటన చేసిన గాని ఎందుకు సంబరాలు చేసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి అని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును భారత దేశంలో మొట్టమొదటిసారి ఇంప్లిమెంట్ చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని ఆ ఘనత సాధించిన మాదిగ పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని అన్నారు. అనంతరం చిరుమర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్ గా ఉన్న డాక్టర్ పిడమర్తి రవి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని విజయతీరాలకు ఇచ్చేచ్చారని అదే ఉద్యమస్ఫూర్తితో రాష్ట్రంలో మూడు దశాబ్దాలకు పైన ఉద్యమిస్తున్న మాదిగలకు పది సంవత్సరాలుగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలి, జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలి తెలంగాణ రాష్ట్రంలో అనే నినాదంతో




ముందుకు నడుస్తూ అభివృఎద్ధికరణ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పిడమర్తి రవి అని అన్నారు. విమర్శ రవన్నకి మాదిగల తరఫున ఉద్యమాభి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, రింగు రాంబాబు జోగు గణేష్ మీసాల మహేష్ కృఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డెమండ్స్‌లో ఆభరణాల ప్రదర్శన



చందానగర్,మేజర్ న్యూస్ : వాణిజ్యరంగంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ .బంగారు కొనుగోలుదారుల కోసం ఎప్పటికప్పుడు నూతన ఒరవడికి శ్రీకారం చుడుతోంది. వినియోగదారుల అభిరుచులకనుగుణంగా బంగారు ఆభరణాలను కళానైపుణ్యతతో నాణ్యతగా తయారు చేస్తోంది.శుక్రవారం చందానగర్ షోరూంలో ఆభరణాల ప్రదర్శన నిర్వహించింది.అనంతరం చందానగర్ శాఖ నిర్వాహకులు మాట్లాడుతూ వినియోగదారులు ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండ్ల సమాహారం, వివాహ, పార్టీ సంబరాల కోసం ఆభరణాలను తెలిపారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 07 నుండి 11 వరకు ప్రదర్శిస్తారని తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థలో ఎన్నో అద్వితీయమైన ఆకర్షణీయమైన.. బంగారు వజ్రాభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయన్నారు.తమ సంస్థ వార్షిక ఆదాయంలో నుంచి సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



## రిజర్వేషన్లపై మంద కృష్ణ అత్యాశకు పోవద్దు

### ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బైరి వెంకటేశం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణతో 57 ఎంబీ ఎస్సీ కులాల గొంతు కోశారని , మాదిగలకు 11 శాతం రిజర్వేషన్స్ కావాలంటున్న మంద కృఎష్ణమాదిగది అత్యాశ అని, ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బైరి వెంకటేశం ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేయాలనే సాహసోపేత నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూనే, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దళితుల్లో అత్యంత వెనుకబడిన కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం తమ కులాలను ప్రభుత్వం 'ఏ' గ్రూప్ లో కలవకపోవడం, మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే 57 ఎంబీఎస్సీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, 2 వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అంథోని వెంకన్న డెక్కలి, సుద్దాల కుమారస్వామి, కోటూరి శ్రీనివాస్, బత్తుల పాండు, నవీన్, మహేష్,రవి డక్కలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శిరిడి సాయిబాబా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం 4వ వార్షికోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో రామకృఎష్ణ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అనిల్ రెడ్డి, మారేళ్ల శ్రీనివాస్, ఎండి ఇబ్రహీం,కాశినాథ్ యాదవ్, శివరాజు గౌడ్, పోశెట్టి గౌడ్ , మున్నా తదితరులు పాల్గొన్నారు.

## మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం క్యాలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీతోకల్సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ప్రత్యేకంగా రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులు ఏదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన మెమోండంను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. అందుకు రాష్ట్ర మంత్రి వెంటనే స్పందించి,మీ సమస్యలను సి.ఎం. దృష్టికి తీసుకువచ్చి, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తగిన హామీ ఇచ్చినట్లు పాల్వాయి శ్రీనివాస్ నాయీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నేతలు రమేష్ కోడిచెర్ల, సింగిడాల రూపేష్ నాయీ, నరేష్ నాయీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : బాలనగర్ లో ఎన్నో ఏళ్లుగా ఉన్నత పాఠశాల భవనం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు అండగా నిలిచి గ్లాండ్ ఫార్మా కంపెనీ సహకారంతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే మాధవరం కృా ఎష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, గ్లాండ్ ఫార్మా డైరెక్టర్ రఘురామన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ బాలానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గ్లాండ్ ఫార్మా వారు నిర్మాణం చేపట్టారన్నారు. గ్లాండ్ ఫార్మా సంస్థ యాజమాన్యం సేవా దృాఎక్పథంతో ముందుకు వచ్చి నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచినందుకు వారికి శాలువాతో సన్మానం చేశారు. ప్రభుత్వం పిల్లల పట్ల శ్రద్ధ చూపకపోయినా సేవా దృాఎక్పథంతో నిర్మాణం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ డైరీ-క్యాలండర్ ఆవిష్కరణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ హెల్త్ ఏడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ-క్యాలండర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి చేతులమీదుగా శుక్రవారం తన కార్యాలయంలో లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం డా.జె. వెంకటి మాట్లాడుతూ హెల్త్ ఏడ్యుకేషన్‌ద్వారా ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడంవల్ల కార్యక్రమాలు,సేవల్లో ఎంతో పురోగతి,సత్ఫలితాలు పొందవచ్చునని ఆయన చెప్పారు. ఈ డైరీ ఆరోగ్య సిబ్బందికి చాలా ఉపయుక్తంగా ఉందని, ఈ డైరీలో ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమాచారాన్ని పొందుపరడం ఎంతో అభినందనీయమన్నారు. హైదరాబాద్ జిల్లాలో ప్రతి ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడమేగాక, మురికివాడుల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై,సేవల లభ్యతతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు




డి.ఎం.హెచ్.ఓ. డా. జయమాలిని, డి.ఐ.ఓ. డా. శ్రీధర్,జిల్లా మాస మీడియా అధికారి జక్కుల రాములు, ఏ.ఓ. సునీల్‌కుమార్, డిప్యూటీ డెమో ఆంజయ్యగౌడ్, ఎస్.పి.హెచ్.ఓస్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చి పేదింటి కుటుంబాలకు అండగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు తప్పుడు వాగ్దానాలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పెళ్లి చేసుకున్న వారికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి తులం బంగారం ఎక్కడ పోయిందని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, బాలనగర్ మండలాల్లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్లు కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నర్సింహ యాదవ్ ,మహేశ్వరి శ్రీహరి, ఎమ్మార్వో తో కలిసి 290 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చి పేదింటి కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేశాడు తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చలేదని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటుగా తులం బంగారం ఇస్తారనే ఆశతోనే ఆడపడుచులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే వారికి మొండి చేయి చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం ఆడపడుచులకు ఇవ్వకపోతే ఊరుకోమని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు హెచ్చరించారు.



కూకట్ పల్లి పాత శివాలయంలో నవగ్రహాల నూతన మండపానికి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని 7 పేస్ బ్రాహ్మణ భవన్ దగ్గర శివాలయంకు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు శంకుస్థాపన చేశారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్టు కాలనీలో శుక్రవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ లక్ష్మి గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు నవీన్ శర్మ బృాఎందం అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మి గణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర చారి, గోవిందరావు, సత్యనారాయణ, మల్లికార్జున్, పితాని శ్రీనివాసరావు, జగదీశ్వర్ గుప్తా, దేవేందర్ గుప్తా, రాము, జీతయ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన పురస్కరించుకొని స్థానికులు పెద్ద సంఖ్యలో గణపతిని దర్శించుకున మొక్కులుసమర్పించుకున్నారు.

# ఫీజులు పెంచారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన





హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఫీజులు అధికంగా పెంచారని శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. హయత్ నగర్లోని పాతరోడ్డులో ఉన్న జీ హై స్కూల్లో ప్రతి విద్యాసంవత్సరం ఫీజులు పెంచుతున్నారని ఆరోపిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్లోని జీ హై స్కూల్లో ప్రతి ఏడాది 30 నుంచి 50 శాతం ఫీజులు అధికంగా పెంచుతున్నారని అన్నారు. ఇలా పెంచుకుంటూ పోతే ఎలా అంటూ నిలదీశారు. దీంతో యాజమాన్యం స్పందిస్తూ ఈ విషయంపై వారం తర్వాత మాట్లాడతామని అక్కడి నుంచి విద్యార్థుల తల్లిదండ్రులను పంపించారు.

# తొర్రూర్‌లో వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజ ర్ న్యూస్ : హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఓ వ్యక్తి అదృాఎశ్యమయ్యాడు. సీఐ నాగరాజు గౌడ్ వివరాల ప్రకారం.. తొర్రూర్ గ్రామ పరిధిలోని రాజీవ్ గృాఎహకల్పలో నివాసముండే మహమ్మద్ వసీం(35) డ్రైవర్గా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం తొర్రూరు గ్రామంలోకి వెళ్లి వస్తానని తన తల్లి మహ్మద్ రజియాకు చెప్పి వెళ్లాడు. రాత్ర అయినా తిరిగి రాకపోవడంతో గత రెండు రోజులుగా బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. ఆందోళన చెందిన వసీం తల్లి మహమ్మద్ రజియా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బీఆర్ఎస్ హయాంలోనే ప్రతి రోడ్ల సౌకర్యం

జిల్లేడు చౌదరి గూడ,మేజర్ న్యూస్, ఫిబ్రవరి7: బీ ఆర్ ఎస్ హయాంలోనే జిల్లేడు చౌదరి గూడ మండలంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేయడం జరిగిందని మాజీ ఎంఎల్ఏ అంజయ్య యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 60 ఏళ్లలో కాంగ్రెస్, తెలుగు దేశం నాయకులు అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. తమ పదేళ్ల కాలంలో మాటలు తక్కువ పనులు ఎక్కువ చేశామని అన్నారు. ప్రతి పల్లెకు, పట్టణానికి సీసీ రోడ్లు అంతర్గత మురుగు కాలువ లు, వైకుంఠ ధామాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. తాండలను గ్రామ పంచాయతీలు చేశామని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు పెద ప్రజలకు పంచడం జరిగిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తున్న మాటలు సారి కావని అన్నారు. జబ్బార్, అజ్మరీ, కోనేరి నర్సింగ్ రావు, రామచంద్రయ్య, గొల్ల వెంకటయ్యలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS' AT: HYDERABAD
O.S.NO 5816 OF 2024

Between:
1. Smt. Prabhavathi W/o. late. A.Nagabhushanam Goud, aged about 71 years, Occ: Household. 2. A.Mahesh Goud S/o. late. A.Nagabhushnam Goud aged: 52 years, Occ: Business 3. A.Jagadish Goud S/o. late. A.Nagabhushnam Goud, aged: 50 years, Occ: Business 4. A.Parmesh Goud S/o. late. A.Nagabhushnam Goud, aged: 49 years, Occ: Business 5 Smt. Kanukuntla Lavanya W/o. K.Rajashekar Goud D/o. late. A.Nagabhushanam Goud, aged about 48 years, Occ: Household,
All are R/o. 1-8-474, Chikkadapally, Hyderabad ...Plaintiffs
And
1. The Tahsildar/ Mandal Revenue Officer. Musheerabad, Hyderabad.
2. All concerned .... Defendants
To
All Concerned

Whereas the above named plaintiffs have filed the above suit to declare them as the legal heirs of late. A.Nagabhushnam. The above suit is posted on 24.02.2025. Any body or all concerned who have any objection, right or interest shall approach the above court on 24.02.2025 at 10:30 A.M., either personally or through an advocate or-else the case will be heard and decided in your absence exparte.

// BY ORDER OF THE COURT//
Sd/-
Sri. AAKULA MANIK PRABHU (3504}
ADVOCATE, 18-5-761 & 762, A.N.Rao Nilayam, Opp: Hanurman Mandir Ground, Meekalbanda, Laldardaza, HYDERABAD - 500 053. Ph: 9391031694

### పద్మారావుకు రాజకీయ జీవితాన్నిచ్చిందే కాంగ్రెస్ పార్టీ..

# కాంగ్రెస్ పార్టీ మీదనే విషం చిమ్ముతున్న పద్మారావు

- పద్మారావు భాష మార్చుకో లేకుంటే ప్రజలే నీకు బుద్ధి చెపుతారు
- కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పద్మారావు గౌడ్ కు రాజకీయ జీవితాన్ని ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. టికెట్ ఇచ్చి 2001లో కార్పొరేటర్ గా గెలిపించింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయాన్ని మరచి పోయి కాంగ్రెస్ పార్టీ మీద విషయం చిమ్ముతున్న పద్మారావు గౌడ్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. 2004లో కాంగ్రెస్ టిఆర్ఎస్ మహాకూటమి తరపున పోటీ చేసిన నిన్ను మొదటి సారి అసెంబ్లీకి పంపించింది కూడా కాంగ్రెస్, ఆదం కుటుంబం అన్న విషయం కూడా నీకు మరొక్క సారి గుర్తు చేయక తప్పడం లేదు. అప్పటికే సికింద్రాబాద్‌లోని మూడు డివిజన్ ల కార్పొరేటర్‌లుగా పనిచేసిన చరిత్ర ఆదం కుటుంబంది. నిన్న జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ అనంతరం నువ్వు చేసిన వ్యాఖ్యలు నీచ నికృష్ట ప్రవృత్తికి నిదర్శనంగా నిలిచాయి. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం, సంక్షేమ అభివృద్ధిపథకాలు అమలు చేస్తుంది రేవంత్ ప్రభుత్వం అన్ని విషయాన్ని ప్రజలు తెలియనీయకుండా చేసే ప్రయత్నంలో భాగంగానే నీవు చేస్తున్న వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కాంగ్రెస ప్రభుత్వ పథకాలు అమలు సందర్భంగా కాంగ్రెస్ నేతలు తప్పకుండా పాల్గొంటారు. పాల్గొనకూడదని చెప్పడానికి నీవెవరు. రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి టీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవదు ఇది ఖాయం. సికింద్రాబాద్ నుండి పద్మారావు బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయం. చెక్కులు తీసుకోవడానికి వచ్చిన ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడే నీ భాష జుగుప్సాకరంగా ఉంటుందని ప్రజలు, అధికారులు, నీ పార్టీ నేతలు సైతం ఈసడించుకుంటున్నారు. 2014 ఎన్నికల్లో తన భార్య మెడలోని పుస్తెలమ్ముకుని పోటీ చేస్తున్నానని చెప్పుకున్న పద్మారావు మరి ఇప్పుడు వేల కోట్ల ఆస్తి ఎలా సంపాదించాడు. అంతేకాకుండా ఒక ఫార్మా కంపెనీని నెలకొల్పే స్థాయికి ఎలా ఎదిగావని ప్రజలే నిన్ను అడుగుతున్నారు. త్వరలోనే మీ అవినీతి చిట్టా అంతా బయటపెడతాం ప్రజలను చులకన చేసి మాట్లా మీ భాషను కూడా బహిర్గతం చేస్తాము. ఈ కార్యక్రమంలో సందీప్ రాజ్, జలందర్ రెడ్డి, షకీల్ ఖాన్, వహీద్ ఖాన్, శిల్పా చారి, గంట చారి సాగర్, అనంత కృష్ణ, కిషోర్ యాదవ్, గణేష్ యాదవ్, అమీర్, భూపతి హరి, మంద సురేష్, శివకుమార్, రవి శంకర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా గీతం ప్రమాణ-2025 ప్రారంభం

### మూడు రోజుల పాటు కొనసాగనున్న విద్యార్థుల వేడుక అలరించనున్న ప్రముఖులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వార్షిక ఉత్సవం. ప్రమాణ-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక, సాంస్కృతిక, సంక్షేమ కార్యక్రమాల మేలు కలయిక అయిన ఈ వేడుక ప్రారంభోత్సవంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ సీహెచ్, రూపేష్ ముఖ్య అతిథిగా,సైన్యాక్స్ గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. విశేషమైన విజయాల కోసం కృషి చేయాలని, అత్యుత్తమ ప్రదర్శనకు తమను తాము సన్నద్ధం చేసుకోవాలంటూ విద్యార్థులను ఎస్పీ ప్రేరేపించారు.హద్దులను అధిగమించి ఆయా వ్యక్తుల అభిరుచులు,ఆసక్తులకు అనుగుణంగా జీవితంలో రాణించాలని శ్రహంజ్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ప్రమాణ - 2025 అధ్యాపక సలహాదారు డాక్టర్ పి.త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు, పలువురు అధ్యాపకులు, తదితరులు ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు.విద్యార్థులంత క్రమశిక్షణతో ఆయా కార్యక్రమాలలో పాల్గొని,ఈ మూడు రోజుల వేడుకను విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రమాణ-2025 తొలి రోజు గీతం నమూనా ఐక్యరాజ్య సమితి (జీఎంయూఎన్), వయ్యారంగా చీర ధరించే కార్యశాల, క్లాసికల్-ఫ్యూజన్ డ్యాన్స్ పోటీలు, రంగోలి పోటీ, లైవ్ పెయింటింగ్-స్కెచింగ్, డిబేట్ పోటీలు, ఓపెన్ మైక్ లతో పాటు పలు వర్క్ షాపులు, రిక్రియేషనల్ థెరపీ, మెంటల్ హెల్త్ బింగో వంటి ఉత్తేజకరమైన సంక్షేమ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ప్రఖ్యాత కళాకారులు నికితా గాంధీ, మంగ్లీ తమ పాటలతో యువతను ఉర్రూతలూగించారు. ప్రమాణ-2025 విద్యార్థులు తమ సృజనాత్మకత, ఆవిష్కరణ, సమగ్రతను ప్రదర్శించడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉంటుందని హామీ ఇవ్వడమే గాక, అవధులు లేని ప్రతిభా స్ఫూర్తిని చాటిచెబుతోంది.

# ఘనంగా...కాంగ్రెస్ నేత మోహన్ రాజు జన్మదిన వేడుక

### మైనంపల్లి హన్మంతరావు ఆశీస్సులు తీసుకున్న మోహన్ రాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి గౌతంనగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బి.మోహన్ రాజు జన్మదిన వేడుకను ఘనంగా జరువుకున్నారు బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందోత్సాహాల నడుమ జన్మదిన సంబురాలు ఘనంగా జరిగాయి. వారందరి సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా వారు ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన, మోహన్ రాజుకు కేక్ తినిపించి, శాలువాతో సన్మానించి, హ్యాపీ బర్త్ డే అంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# 127వ జయంతి వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు నేతాజీ నగర్ లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ వేడుకలు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల కో చైర్మన్ ఎం వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అంగన్వాడి చిన్నారులతో కలిసి కేక్ ను కట్ చేసి అందరికీ పంచారు. రమాబాయి ఆశయాలను నేటి మహిళలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్, సుదర్శన్, శ్యామ్ రావు, శివకుమార్ ,దినేష్, సాంబశివ, లక్ష్మీనారాయణ ,రేణుక, రాజ్యలక్ష్మి, మనోరమ, రేఖ తదితరులు పాల్గొన్నారు

## జోనల్ కమిషనర్‌తో హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ భేటీ




కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎస్ ఎన్ డి పి నిధులతో మంజూరైన నాలా పనులను వెంటనే చేపట్టాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కోరినట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. శుక్రవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఎస్ ఎన్ డి పి నిధులు 12:30 కోట్లు మంజూరయ్యావని ఏపీ ఎస్ సి బి కాలనీ నుండి బైరామాల గూడ చెరువు వరకు పనులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం రాకముందే పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల వారు వరద నీటితో ఇబ్బందులు పడరని వెంటనే అట్టి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే అట్టి పనులు ప్రారంభించే విధంగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు డివిజన్లో పలు సమస్యలను పరిష్కరించే విధంగా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

## మాతా రమాబాయి 127వ జయంతి వేడుకలు



బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్‌టి నగర్‌లో అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ బోరబండ డివిజన్ అధ్యక్షుడు పావనం శివశంకర్ మాల (బొట్టు శివ) ఆధ్వర్యంలో మాతా రమాబాయి 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ జనరల్ సెక్రటరీ గోపాల్, దశరథం, లక్ష్మీబాయి, సునీత, చంద్రకళ, రాధా, నారాయణరెడ్డి, రాజు, శంకర్, రంజిత్, తులసిరామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామానుజ గణిత పోటీ పరీక్షల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

## విధ్యార్థులను అభినందించిన జడ్.ఈ.ఓ అంకమరావు





వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃరామానుజ జిల్లా స్థాయి గణిత పోటీ పరీక్షల్లో వనస్థలిపురం భాష్యం విధ్యార్థులు తమ సత్తా చాటారు. జిల్లా స్తాయిలో జరిగిన పోటీ పరీక్ష్లల్లో వనస్థలిపురం భాష్యం పాఠశాలకు చెందిన 3వ తరగతి విధ్యార్ధి వి. గౌరవ్ జిల్లా మొదటి స్థానంలో, అంజలి సహస్ర ఐదవ తరగతి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి తమ ప్రతిభను చూపారు. విధ్యార్థులు ఇటువంటి పోటీ పరీక్షల్లో పాల్గొంటూ వారి మేధాశక్తిని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో బాష్యం జడ్.ఈ.ఓ అంకమరావు సూచించారు. విధ్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే సంకల్పంతో భాష్యంలో అత్యుత్తమ విద్యా బోధన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బాష్యం పిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ చిన్నతనం నుంచే విధ్యార్థులకు విద్యతో పాటు సామాజిక దృక్పదం పట్ల అవగాహన కలిస్తు వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా భాష్యం విధ్యా సంస్థలు ముందుకు సాగుతున్నాయని, విధ్యార్థులలో దాగి ఉన్న మేధోసంపత్తిని వెలికి తీసే విధంగా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తు ఉత్తములుగా తీర్చి దిద్దడమే బాష్యం ఆధ్యాపక బృందం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, లిటిల్ ఛాంప్స ప్రిన్సిపాల్ హేమంతలక్ష్మి ఆద్యాపక బృందం పాల్గొని విధ్యార్థులను అభినందించారు.

# మహా కుంభమేళా 2025లో ఆధ్యాత్మిక ఒడిస్సీని ప్రారంభించిన సుధా రెడ్డి

## మేజర్ హ్యూమానిటేరియన్ ఇనిషియేటివ్ ప్రకటన



హైదరాబాద్, మేజర్ న్యూస్: విశిష్ట పరోపకారి, వ్యాపార నాయకురాలు సుధా రెడ్డి పవిత్రమైన మహా కుంభమేళా 2025లో పాల్గొన్నారు, సమకాలీన మానవతా సేవతో పురాతన సంప్రదాయాలను సజావుగా మిళితం చేసే మూడు రోజుల ఆధ్యాత్మిక విహారయాత్రను ఖచ్చితంగా ప్లాన్ చేశారు. ఆమె తీర్థయాత్ర ఆధ్యాత్మిక ఇమ్మర్షన్, ధార్మిక ఔట్రీచ్ రెండింటినీ కలిగి ఉంది. ఆధునిక సామాజిక అవసరాలను పరిష్కరిస్తూ భారతదేశ సాంస్కృాతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో ఆమె నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వాస్తుపరంగా ముఖ్యమైన శివాలయ పార్కు, చారిత్రాత్మకంగా సుసంపన్నమైన సోమేశ్వర్ మహాదేవ్ మందిరం, పూజ్యమైన వేణి మాధవ మందిరంతో సహా ప్రయాగ్‌రాజ్ యొక్క ఆధ్యాత్మిక ప్రదేశాల అన్వేషణతో ఆమె ప్రయాణం ప్రారంభమైంది, సుందరమైన ఆరైల్ ఘాట్ వద్ద సంధ్య ధ్యానంతో ముగుస్తుంది. ప్రగాఢ భక్తితో, రెడ్డి ఫిబ్రవరి 6వ తేదీ శుభప్రదమైన వేళల్లో త్రివేణి సంగమం వద్ద జరిగిన పవిత్ర సంగమ స్నానంలో పాల్గొన్నారు. దీని తరువాత గంగా, యమునా మరియు పౌరాణిక సరస్వతి నదుల ఆధ్యాత్మిక సంగమం వద్ద సాంప్రదాయక బోటు ప్రయాణం, ప్రముఖ మత పండితులతో కలిసి సంప్రదాయ వేడుకలు నిర్వహించారు.సుధా రెడ్డి మాట్లాడుతూ మహా కుంభమేళా ఆధ్యాత్మిక జ్ఞానోదయం, మన ప్రాచీన నాగరికత యొక్క శాశ్వతమైన జ్ఞానం కోసం మానవత్వం యొక్క శాశ్వతమైన అన్వేషణను సూచిస్తుంది. ఈ పవిత్ర సంప్రదాయాలలో పాల్గొనడమే కాకుండా మా స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా అంకితభావంతో కూడిన ఆత్మల సమూహానికి సేవ చేయడం గొప్ప గౌరవం.

# 11న డా.ధూళిపాళకు 'ఉపాసన సమ్మాన్ పురస్కారం'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఈనెల 11న మంగళవారం సాయంత్రం 5గంటలకు అవధాన ప్రాచార్య డా.ధూళిపాళ మహాదేవమణికి 'ఉపాసన సమ్మాన్ 2025' పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. త్యాగరాయగానసభలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉపాసన సంస్థ కార్యదర్శి మహేశ్వరి పేర్కొన్నారు. సాహితీసమర్చన -శీర్షికన ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. 'బృహత్ శ్రీధరీయము' -పుస్తకావిష్కరణ నిర్వహిస్తున్నారు. విష్ణువు, శివుడు, అమ్మవారిని స్తుతిస్తూ అవధాని డా.ధూళిపాళ రాసిన 108 పద్యాల రచన ఇది. సినీగేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. సాహితీవేత్తలు-బంకుపల్లె రమేశ్‌శర్మ, పరిమి శ్రీరామనాథ్,మాపుడూరి సూర్యనారాయణమూర్తి,మరుమాముల దత్తాత్రేయశర్మ,మరుమా ముల వెంకటరమణశర్మ, డా.బులుసు అపర్ణ, డా.తాతా సందీప్ శర్మ, కళావీఎస్ జనార్ధనమూర్తి(గానసభ అధ్యక్షులు) -అతిథులుగా పాల్గొంటున్నారు.మహేశ్వరి,దివాకర్‌రావు ఆలూరు, సీతాపతిరావు ఓలేటి, ఆలూరి కళ్యాణి-ఉపాసన నిర్వాహకులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొని ఈ వివరాలను తెలిపారు. సంగీతసాహిత్య ప్రియులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు హాజరుకావాలని వారు కోరారు. సాహితీవేత్తలు మండపాక పార్వతీశ శాస్త్రి-ఉమాదేవి(మహేశ్వరి-కళ్యాణి ల తల్లిదండ్రులు)ల సంస్మరణలో ఈవేడుకలను నిర్వహిస్తున్నట్లు 'ఉపాసన' నిర్వాహకులు పేర్కొన్నారు .ఉమాపార్వతీశ్వర సమర్చన నమస్కృతి(ఉ.పా.స.న) 2009 తరువాత ఈ 2సాహితీ సమర్చన'నిర్వహిస్తున్నామన్నారు.

# సీసీ రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ బాగ్ హయత్నగర్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేజ్ 3 కాలనీలో దాదావు రూ.30 లక్షలతో నిర్మిస్తున్న రాజరాజేశ్వరి, పవనగిరి కాలనీ, శివం హిల్స్ కాలనీలను అనుసంధానించే లింక్ రోడ్ల నిర్మాణాలను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశాలలో నిరసనలు ధర్నాలు చేసి అభివృాద్ధి పనులకు నిధులు తీసుకువస్తున్నామన్నారు.రాబోయే మరి కొద్దిరోజులలో మిగిలిన రోడ్లు పూర్తి చేసి కాలనీ పార్క్ లో బోర్ వేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తన్నీరు హరిప్రసాద్, హరినాథ్, నరసింహుడు, శ్రీనివాస్ రెడ్డి, యాస శ్యామ్ సుందర్ రెడ్డి, పీవీ రావు, ప్రభాకర్ రెడ్డి,బిజెపి నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్, పొట్లపల్లి సాయిరాం గౌడ్, తడిసిన శ్యామ్ సుందర్ రెడ్డి, జయతేజ, మోహన్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె కరపత్రాన్ని విడుదల చేసిన జేఏసీ నాయకులు



కాప్రా,మేజర్ న్యూస్..సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మె కరపత్రాన్ని గురువారం ఈసీఐఎల్ బస్ స్టాండ్ లో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న,వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి,కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య,యాదగిరిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. జనవరి 27న సమ్మె నోటీస్ అందజేసిన నేటి వరకు సంబంధిత మంత్రి స్పందించక పోవటంతో సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు యాకుబ్ రాజ్,యుగంధర్ రెడ్డి,కిష్టయ్య, నజీర్,గణేష్,రాములు,రవీందర్ లు పాల్గోన్నారు.

## సామాజిక సాధికారత దేశానికే సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శం ఎండి సలీం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సామాజిక సాధికారత దేశానికే సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శం అని కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం అన్నారు. కుల గణన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు లోకసభ ప్రతిపక్ష నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ , ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ కిట్టు , మేడ్చల్ జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ బాలరాజు, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు డి.రంగస్వామి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు బి.చందు, కూకట్ పల్లి నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ జె.రాజు, కూకట్ పల్లి నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ సాయి ప్రణతి,
యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సి.సి.కెమెరాల నెట్‌వర్క్‌ను ప్రారంభించిన ఈస్ట్ జోన్ డి.సి.పి. బాలస్వామి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా గురువారం రాత్రి ఈస్ట్‌జోన్ డి.సి.పి. బాలస్వామి,అదనపు డి.సి.పి. జె. నర్సయ్య,చిలకలగూడ డివిజన్ ఏ.సి.పి. ఇన్‌స్పెక్టర్ అనుదీప్‌లతోకల్సి ఎస్.పి.కాలేజీ పరిసరాల్లో సి.సి.టి.వి.కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి. కాలేజీ చైర్మన్ పి. హరినాథ్‌రెడ్డి, కార్యదర్శి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 60 కోట్ల రూపాయల అప్పులు తీర్చేందుకే..

● నెలకు రూ. 40 లక్షల వడ్డీ భారంగా మారింది ● అందుకే చిట్యాల, మిర్యాల గూడ ఆస్తులు అమ్మకానికి..

● ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పారదర్శకంగా విక్రయిస్తాం ● మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి




హయత్ నగర్ మేజర్ న్యూస్,: మదర్ డెయిరీ అభివృద్ధికి అడ్డంకిగా మారిన అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకు సంస్థకు చెందిన కొన్ని స్థిరాస్తులు అమ్మక తప్పడం లేదని నార్మాక్ పాలకవర్గం చైర్మన్గుడిపాటి మధుసూదన్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హయత్నగర్లోని మదర్డెయిరీ ప్రధాన కార్యాలయంలో 26వ ప్రత్యేక సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త పాలకవర్గం ఏర్పడినన నాటి నుంచే సంస్థను లాభాల బాట పట్టించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. గతంలో 50 వేల నుంచి 55 వేల లీటర్ల పాల అమ్మకాలు ఉండగా.. తమ పాలకవర్గం ఏర్పడిన 3 నెలల కాలంలో 82 వేలకు చేరిందన్నారు. ఎంత మంచి సీజన్లో అయినా కూడా పాల అమ్మకాలు 1 లక్షా 20 వేల లీటర్లకంటే దాటలేదని, త్వరలోనే ఆ మార్కు చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు కూడా పాలను సంస్థ ఆధ్వర్యంలో అమ్ముకోగలిగితే .. గతంలో వచ్చిన లాభాలు మళ్లీ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆ లాభాలతో మిగిలిన ప్రాపర్టీస్ను సంస్థ పేరు మీద చేసుకుని వాటిని నిలబెట్టుకుంటామన్నారు. చిట్యాల, మిర్యాలగూడ ఆస్తులు అమ్మేందుకు తీర్మానం ప్రస్తుతం సంస్థకు అంతా కలుపుకుని సుమారు రూ. 60 కోట్ల అప్పు ఉందని మధుసూధన్రెడ్డి చెప్పారు. అందులో బ్యాంకు రుణం సుమారు రూ. 35 కోట్లు కాగా, రైతులకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. సంస్థ ఫండ్రూ. 12 కోట్లతో స్థిరాస్తులు ఉన్నాయన్నారు. బ్యాంకు రుణాలు నెలకు రూ. 40 లక్షలు.. అలా ఏడాదికి రూ. 5 కోట్లు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ అప్పుల నుంచి బయట పడితే ఆ భారం తగ్గి లాభాల బాట పడతామన్నారు. అందుకే చిట్యాల, మిర్యాలగూడలో ఉన్న మదర్డెయిరీ స్థిరాస్థి అమ్మాలని పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు. ఆ తీర్మానానికి ఆమోదం తెలిపేందుకు సంస్థలో సభ్యులైన 368 మంది సంతకాలు చేయాలన్నారు. ఈ విషయంలో ఎక్కడా ఎవరినీ ఫోర్స్ చేయడం లేదన్నారు. నల్గొండ, చిట్యాల , మిర్యాలగూడ ఆస్తుల విక్రయానికి పదిమంది తో కమిటీ వేసి , ఫీల్డ్ మీదికి వెళ్లి అంతా పారదర్శకంగా ఎక్కడా అవినీతి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మధుసూధన్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు గుత్తా జితేందర్రెడ్డి, శ్రీకర్రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి ప్రస్తుత పాలకవర్గం సభ్యులు , రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హెయిర్ సైన్సెస్ క్రికెట్ ఐకాన్లు, సెలబ్రిటీల కోసం ప్రఖ్యాత హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ గమ్యం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: హెయిర్ సైన్సెస్, హెయిర్ రీస్టోరేషన్‌లో స్వర్ణ ప్రామాణికంగా స్థాపించబడింది. ఇది క్రికెట్ దిగ్గజాలు, అంతర్జాతీయ క్రీడాకారులు, బాలీవుడ్ ప్రముఖుల నమ్మకాన్ని పొందింది. ఢిల్లీ-ఎన్సీఆర్, ముంబై, హైదరాబాద్, భువనేశ్వర్‌లో ఆధునిక క్లినిక్‌లు ఉన్నా, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సొల్యూషన్స్ కోసం ప్రధాన గమ్యం అవుతోంది. ఇది శాస్త్రీయ నిపుణతతో కళాత్మక దక్షతను సమ్మిళితం చేస్తుంది. లెజెండ్స్‌తో చేరండి క్రికెట్ ఎలైట్ నమ్మకంతో ఎంచుకున్న బ్రాండ్. క్రికెట్ దిగ్గజాలు మోహమ్మద్ శమీ, రవి శాస్త్రి, మోహమ్మద్ అజహరుద్దీన్, మైఖేల్ బేవెన్ తమ నమ్మకాన్ని ఉంచారు, వారు దీనికి చెందిన ఆధునిక హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సాంకేతికతలు గల ట్రాన్స్ఫర్మేటివ్ శక్తిని అనుభవించారు. సహజమైన, సమ్మిళితమైన, దీర్ఘకాలిక ఫలితాలను అందించ డానికి ప్రఖ్యాతమైన , ఇప్పుడు క్రికెట్, దాని బయట ఉన్న ప్రతిష్ఠాత్మక వ్యక్తుల ఎంపికగా మారింది. భారత క్రికెట్ స్టార్ మోహమ్మద్ శమీ, హెయిర్ రీస్టోరేషన్ ప్రొసీజర్ చేయించుకున్నవాడు, ఆయన అనుభవాన్ని పంచుకుంటూ చెప్పారు. ఈ ప్రొసీజర్ నా ఆఫ్-ఫీల్డ్ జీవితంలో కొత్త ఉత్సాహాన్ని తెచ్చింది. నా ఆశల్ని మించిపోయింది, ఫలితాలు అద్భుతంగా ఉన్నాయి. 4,500+ గ్రాఫ్టులు ట్రాన్స్‌ప్లాంట్ చేయించిన శమీ యొక్క విజయకథ. ఈ క్లినిక్ అసాధారణ ఫలితాలను కనీస అసౌకర్యంతో సాధించే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. భారత మాజీ క్రికెటర్, హెడ్ కోచ్ రవి శాస్త్రి పై తన నమ్మకాన్ని ధృవీకరించారు, హెయిర్ విషయంలో అన్నీ తీసుకెళ్తాయి. ఇంకొన్ని ప్రదేశాలు కాదు! ఆయన చేసిన ప్రొసీజర్ సహజమైన, వయస్సుతో అనుగుణమైన లుక్‌ను తీసుకొచ్చింది, ఇది యొక్క అప్రతిహత నిపుణతను మరింత బలపరుస్తుంది.అలాగే, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మోహమ్మద్ అజహరుద్దీన్‌ను ప్రశంసిస్తూ చెప్పారు. నేను మొదట్లో హద్దులు పెడుతున్నాను, కానీ ఈ ప్రొసీజర్‌ను చాలా సులభంగా చేయించింది. ఫలితాలతో నేను చాలా సంతోషంగా ఉన్నాను. 8,000 గ్రాఫ్టులు ట్రాన్స్‌ప్లాంట్ చేయించిన అజహరుద్దీన్ యొక్క రూపాంతరం యొక్క అద్భుతమైన అనూహ్య సౌందర్యాన్ని, అచేతనమైన ఫలితాలను అందించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి సరిహద్దులను దాటిన నమ్మకం యొక్క అద్భుతమైన ప్రతిష్ట భారతదేశం వెనుక, ప్రపంచ వ్యాప్తంగా కూడా ప్రఖ్యాత క్రికెటర్లు, క్రీడా వ్యక్తిత్వాలు ఈ సంస్థ నిపుణతను ఎంచుకుంటున్నారు. ఇందులో భాగంగా ఉన్న ప్రఖ్యాత నామాలు: రోహన్ గవాస్కర్ మాజీ భారత క్రికెటర్, సారెద్ అహ్మద్ అఫ్ఘానిస్తాన్ పేసర్, నిఖిల్ చోప్రా మాజీ భారత క్రికెటర్, మోర్నే వాన్ వైక్ మాజీ దక్షిణ ఆఫ్రికా క్రికెటర్, నిక్ కాంప్టన్ మాజీ ఇంగ్లాండ్ క్రికెటర్, ఆర్. శ్రీధర్ మాజీ ఫీల్డింగ్ కోచ్, భారత క్రికెట్ టీం యొక్క దృష్టి వేత్తలు ప్రపంచ ప్రఖ్యాత నిపుణులు డా. ప్రదీప్ సెతి డా. అరికా బన్సల్ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను శ్రద్ధతో కళాత్మకతతో సమ్మిళితం చేస్తూ ఫలితాలను అందిస్తుంది. ఇవి మాత్రమే కాదు, మానసిక విశ్వాసాన్ని కూడా తిరిగి పొందడానికి సహాయపడతాయి. ప్రతి ప్రొసీజర్ వ్యక్తిగతంగా అనుకూలీకరించబడింది, ఇది ప్రతి క్లయింట్‌కు అత్యుత్తమ నిపుణత, శ్రద్ధను అందిస్తుంది. హెయిర్ రీస్టోరేషన్‌లో ఉత్తమమైనది కోరుకునే వారికోసం, కేవలం ఒక ప్రొసీజర్‌ను అందించడం మాత్రమే కాకుండా, ఒక జీవనోపాధి మార్పు చేయడం అనుభవాన్ని ఇస్తుంది. నమ్మకం ఉంచిన విజేతలతో చేరండి, హెయిర్ రీస్టోరేషన్ పరాకాష్ఠను అనుభవించండి. **హెయిర్ సైన్సెస్ గురించి...** 2010లో స్థాపించబడిన హెయిర్ సైన్సెస్, ప్రపంచ ప్రామాణికమైన హెయిర్ రీస్టోరేషన్ స్థాపించడంలో మార్గదర్శిగా నిలిచింది, ఇది ఆధునిక వైద్య ఆవిష్కరణలను కళాత్మక ఖచ్చితత్వంతో కలిపి ఉంటుంది. 50+ దేశాలలో ఉన్న తన క్లయింట్లతో, , నిరంతరంగా అద్భుతతను పునరావృతం చేస్తూ, సహజమైన, దీర్ఘకాలిక ఫలితాలను అందిస్తుంది, ఇవి తమదైన మాటలు.

# సామాజిక సేవతోనే మానసిక సంతృప్తి

## కర్పూరి ఠాకూర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అశ్విని ఆంజనేయులు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరే దాంట్లో ఉండదని కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు అన్నారు. వనస్థలిపురం గౌతమినగర్ లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన అన్నదానం, పండ్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన హాజరై సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరే దాంట్లో ఉండదన్నారు. సామాజిక సేవకు రాలు యం. వైష్ణవి జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దివ్యాంగులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేయడం వారి సేవా తత్పర తకు నిదర్శనమని, ప్రతి ఒక్కరు తమ వంతు చేతనైనంత మేర అనాథలు, వృద్ధులు, పేదల కోసం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో యువ చిత్ర కళాకారుడు యం. ప్రవీణ్‌కుమార్, ఆశ్రమ నిర్వాహకులు బాలేశ్వర్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి కూకట్ పల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రాందేవ్ ఆస్పత్రి సీఈఓ యోబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆదివారం ఉదయం 9 గంటల రెండు గంటల వరకు, జంట నగరాలలో నడుము, వెన్నుముక సమస్యల నిపుణులైన ప్రముఖులు డాక్టర్ హిమాన్షు ఆర్ ప్రసాద్ రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ క్యాంపు డాక్టర్ ను సంప్రదించి ఎక్స్రే, బిఎండి, న్యూరోపతి టెస్ట్, సిబిపి, ఈఎస్ఆర్, సిఆర్ పి, ఎస్ ఆర్, యూరిక్ క్యాసిడ్, ఎస్ఆర్ఆర్, ఐటిబి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ సలహా మేరకు ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000 కు చేయబడును అని అన్నారు. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరారు. ఉచిత శిబిరం నందు అనుభవజ్ఞులైన ఫిజియోథెరఫీ డాక్టర్ పవన్ ఫిజియోథెరపీ చికిత్స చేయబడునని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాప్రా,మేజర్ న్యూస్..విద్యుత్ మరమత్తుల కారణంగా శనివారం మౌలాలి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి మీర్ పేట్ ఫీడర్ పరిధిలోని మీర్ పేట్ తిరుమల నగర్ కాలనీ,న్యూ శ్రీనగర్ కాలనీలో ,11కెవి కృష్ణానగర్ ఫీడర్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ,మంగవురం కాలనీలో కొంత భాగం ఉదయం 11గంటలనుండి 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు విద్యుత్ ఆపరేషన్ ఎఈ తెలిపారు.

## అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ సబ్ పెడర్‌ను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్-సౌత్ వెస్ట్ జోన్ టీమ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్ రాష్ట్ర సబ్ పెడ్లర్‌ను కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్ సౌత్ వెస్ట్ జోన్ టీమ్ పోలీసులు పట్టుకుని అతనివద్దనుంచి సుమారు 11లక్షలకుపైగా విలువైన హ్యాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మున్వర్ తెలిపారు. శుక్రవారం టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయన వెల్లడించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సరతా పూజారి,డ్రగ్స్‌ను సరఫరా చేస్తుంటాడు. ఇతను పరారీలో ఉన్నాడని, ఏ-2 అయిన లలిత్ మండి (22) సబ్ పెడ్లర్‌గా వ్యవహరించాడని, ఇతను తెలిసిన వారికి హాష్ ఆయిల్‌ను టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో అందజేసేందుకు వస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం అందడంతో, వలపన్ని ఏ-2ను అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఏ-1 పరారీలో ఉన్నాడని ఆయన తెలిపారు. సౌత్ వెస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి, టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ ఏ. రాములు,అదనపు ఇన్‌స్పెక్టర్ బి. అభిలాష్, ఎస్.ఐ.లు మహ్మద్ అంజద్ షరీఫ్,టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ. ఆర్. శరత్‌చంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ అర్.ఎం.పి మరియు పి.ఎం.పి ఉమ్మడి సంఘాల వేదిక అద్వర్యంలో ఎం.ఎల్.సి కోదండరాం ని కలిసి రాష్ట్రం లో అర్.ఎం.పి మరియు పి.ఎం.పి సమస్యలను వివరించి సమస్యలు పరిశ్కరించాలని విన్నవించుకోవడం జరిగింది. ఈ కారిక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘాల అద్యక్షులు ఉక్కుల అశోక్ ,భాలబ్రం హ్మాచారి, వెంకట్ రెడి, మోహన్ బాస్కర్, రవిందర్, బాలక్రిష్ణ, మహెందర్ తదితరులు పాల్గొన్నరు.

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

# తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి... స్లీప్ థెరప్యూటిక్స్ క్లినిక్ ప్రారంభం






హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, యాంత్రిక జీవనం కారణంగా, చాలా మంది తమకు తెలియకుండానే నిద్ర లేమి సమస్యలతో బాధపడుతున్నారు, దీని పై అవగాహన లేమి వలన అందుబాటులో ఉన్న చికిత్సల గురించి కూడా తెలియదని స్లీప్ థెరప్యూటిక్స్ వ్యవస్థాపకురాలు, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ స్లీప్ స్పెషలిస్ట్ డాక్టర్ హర్షిణి ఎర్రబెల్లి అన్నారు.

స్లీప్ థెరప్యూటిక్స్ అనేది అత్యాధునిక, ప్రత్యేక వైద్య సదుపాయాలతో కలిగియున్నది ఇందులో గురక, నిద్రలేమి, పగటిపూట నిద్రపోవడం,నిద్రలో నడవడం వంటి వివిధ నిద్ర రుగ్మతలతో బాదపడుతున్న వారికీ సమగ్ర చికిత్సను అందిస్తుంది. స్లీప్ థెరప్యూటిక్స్ మొదటి బ్రాంచ్ జూబ్లీ హిల్స్ లో స్థాపించమని, తమ రెండో బ్రాంచ్ ను శుక్రవారం కూకట్ పల్లి లో ప్రారంభిస్తున్నామని ఈ తరహా సెంటర్ తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటిదని, డాక్టర్ హర్షిణి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫ్లోరెన్స్ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ డాక్టర్ లోరెంజో కార్బెట్టా, బోలోగ్నా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ డాక్టర్ పియరో కాండోలి పల్మోనాలజీ నిపుణులు హాజరై స్లీప్ థెరప్యూటిక్స్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వ్యక్తి ఆరోగ్యానికి నిద్ర ఎంతో కీలక పాత్రను పోషిస్తుందని, మధుమేహం, రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, అల్జీమర్స్ వంటి వ్యాధులకు నిద్ర లేమి సమస్య కారణం కావొచ్చని వారు వివరించారు. అత్యాధునిక స్లీప్ లాబొరేటరీలను కలిగి ఉన్న అత్యాధునిక స్లీప్ సెంటర్ స్థాపించినందుకు వారు డాక్టర్ హర్షిని అభినందించారు.నిద్రలేమి సమస్యల పై అవగాహన పెంపొందించడంతో పాటు రోజువారీ జీవితంలో ఇది చూపే గణనీయమైన ప్రభావాన్ని అందరికి వివరించి అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్యం పై ప్రచారం నిర్వహించి ఈ సమస్యలతో బాధపడుతున్న వారికి సరైన వైద్యం అందించాలనే ముఖ్య ఉద్దేశం తో ఈ సెంటర్ ను ప్రారంభించానని డాక్టర్ హర్షిణి స్పష్టం చేశారు.

అనంతరం మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,నిద్ర సమస్యల గురించి అవగాహన లేకపోవడం ఒక ప్రధాన సామాజిక సవాలుగా మిగిలిపోయిందని,అవగాహన సాంకేతిక పురోగతి రెండింటినీ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. నిద్ర రుగ్మతల వల్ల కలిగే సామాజిక పరిణామాలు, గురక విడాకులకు సైతం దారితీసిన సందర్భాలు, ట్రాఫిక్ ప్రమాదాలకు కూడా కారణమైందని అయన గుర్తుచేశారు.

# బిజెపి ఆర్ఎస్ఎస్ చేతిలో రేవంత్ సర్కార్

## మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :బీజేపీ పార్టీ మాతృాఎ సంస్థ, అర్ఎస్ఎస్ చేతిలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ సర్కార్ నడుస్తుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృాఎష్ణ ఘాటుగా ఆరోపించారు. మొదటి నుండి రేవంత్ ఆలోచన చాలా వ్యత్యాసంగా ఉందని, అయన నేటికీ తన మాతృాఎ సంఘం, బీజేపీ తో కలిసి రాజకీయం చేస్తూన్నారని, అణగారిన కులాల లెక్కలు తగ్గించి, అగ్రకులాల లెక్కలు ఎక్కువ చూపించి నప్పుడే అయన వైఖరి ప్రజలకు అర్థం అయ్యిందని, అదేవిదంగా ఎస్సి జనాభా తెలంగాణా వచ్చే నాటికే 17శాతం ఉందని పబ్బతి గుర్తు చేశారు.. నల్గొండ రెడ్లు ఒక దగ్గర కూసోని రాసిన జనాభా లెక్కలు అసెంబ్లీ లో పెట్టడం ఆలస్యం వెంటనే దాని లో నుండి మాలలను ఘోరం గా 15లక్షలకు కుదించడమే కాకుండా, వారికి 5 శాతం రిజర్వేషన్స్ ఇవ్వడం అణాగరిక మైన కక్ష పూరిత ఉద్దేశం అన్నారు. ముఖ్యమంత్రి తన నోటుకు ఓటు కేసు నుండి తప్పించుకోవడానికి, గెలిపించిన మాలలను చంపడం పాశవిక చర్యగా అభివర్ణించారు.జాతికి జరుగుతున్న ద్రోహన్ని చూస్తూ, తెలంగాణా కాంగ్రెస్ పార్టీ మాల చట్ట సభల సభ్యులు నోరు మూసుకొని ఉండటం సొంత తల్లిని చంపుతుంటే చేతులు కట్టుకున్నట్లే అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సుప్రీం కోర్టు తీర్పు లో చెప్పినట్టు, జాతీయ జనాభా లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా ఉమ్మడి రాష్ట్రము లో 2011 జరిగిన జనాభా లెక్కలు తీసుకొని అందులో నుండి దాదాపు 15 లక్షల మంది మాలలను తొలగించడం వెనుక, అర్ ఎస్ ఎస్, బీజేపీ కిషన్ రెడ్డి ఉన్నారని మాల మహానాడు ప్రగాఢంగా నమ్ము తొందన్నారు. మోడీ, సుప్రీం కోర్టు న్యాయ వాదులను తన గుప్పిట్లో పెట్టుకుని ఈ వర్గీకరణ తీర్పు తెచ్చారని ఆరోపించారు. రాజ్యంగాన్ని కాపాడుకునే పనిలో ఉన్న మాల కులాన్ని తక్కువ చూపించి అంటరాని కులాల మధ్య విధ్వంసం రేపిన బీజేపీని తెలంగాణాలో అధికారం లోకి తేవాలని తపన పడుతున్న సమయంలో త పాత మిత్రుడు రేవంత్ ముఖ్యమంత్రి కావడ బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ చేతిలో, రేవంత్ సర్కార్ నడుస్తోందన్నారు. ఉనికే లేని బిజెపి కి పార్లమెంట్ సీట్లు పెరగడం ద్వారా ఇదంతా లోపాయి కారి ఒప్పందం అని ఒక సామజిక సంస్థ గా మేం నమ్ముతున్నామని పబ్బతి అన్నారు. తెలుగు ప్రాంతాల్లో తప్ప దేశంలో ఎక్కడ కూడా వర్గీకరణ పైన చర్చలు గానీ కమిషన్ లు వేయలేదని రేవంత్ కచ్చితంగా అర్ ఎస్ ఎస్ ముఖ్యమంత్రి అని శ్రీకృాఎష్ణ విమర్శించారు. సీట్లు పెరగడం ఇదంతా లోపాయి కారి ఒప్పందం అన్నారు.

# జెల్దివిద్యాధర్ ప్రేమకవిత్వం 'కోహినూరు'!




ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : ప్రేమంటనే గొప్ప భావనావెల్లువ. దానికి కవిత్వం తోడైతే ఎలా ఉంటుంది?! బం గారానికి తావి అబ్బినట్లు ఉంటుంది కదా! అదే డాక్టర్ జెల్ది విద్యాధర్ రాసిన ప్రేమకవిత్వం 'కోహినూరు'. కమ్యునిజం పరి మళంతో ఉన్న అభ్యు దయం, దానికితోడు అంబేద్కరిజం, సామాజిక రుగ్మతలపై స్పందించి అక్షరీకరించే అలవాటు. జీవన యానంలో మంచి ఉద్యోగం దానికితోడు మంచి వంన సు. కవిత్వపు మెళకువలు తెలుసు, విమల సాహితీ అనే ఓ సాహితీ సంస్థ వ్యవస్థాపకులు. ఇంకేమందు 'జెల్ది' కలం నుండి పదునైన కవిత్వం ఎలా కారుండా ఉండగలదు?! అలవోకగా అలా పేజీలు తిరగేసి కవిత్వం అయిపోయిందనుకుంటే సరిపోదు..వాక్యం వాక్యాన్ని నాగార్జున సిమెంట్ అంత గట్టిగా అతికి పేర్చి వాక్యాలు వాక్యాలు ఇటుకలు ఇటుకలుగా గోడలుగా పేర్చి తాజ్మహల్ లాంటి ప్రేమకవిత్వాన్ని కట్టాడు జల్దివిద్యాధర్రావు అదే 'కోహినూరు' కవితాసంపుటి. ప్రేమకవిత్వమే గాక ఈ కవిత్వంలో సామాజిక సమస్యలపై ,యుద్ధం-శాంతిపై , ఉగ్రవాదం, మతతత్వంపై స్ఫూర్తివంతమైన కవితలు ఉన్నాయి.63కవితలు ఉన్నాయి ఈ పుస్తకంలో .కొన్ని కవిత్వపు పాదాలు ఇలా....కాలానికి నిలిచిన నమ్మకమేదైనా గొప్పదేగా(పే27)/మతాలన్ని పలకాలి ఏకైక వాక్యమై ప్రపంచశాంతి శపథం(పే74)/నీ ఓర చూరు చివర పుష్పించిన రెండు కుసుమాలు కావాలి(పే95)/యక్షలోకం నుండి గంధర్వలోకం పోతూ దారి తప్పావా(పే117)/దగ్గరైనా దూరమైనా అమలిన బంధంతో బక్కటవ్వచ్చు(పే137)/ఆ గీతలు ఆకాశం నుండి నిలువుగా మొదలయ్యాయా('పే151)...ఇలా డా.జెల్ది విద్యాధర్ కవిత్వపు వాక్యాలతో తాజ్మహల్ను కట్టాడు(పేర్చాడు!) ప్రేమకు కోహినూర్ వజ్రాన్ని అందించాడు!

# వర్గీకరణ జరిగినా మాల, మాదిగ వర్గాలకు జరిగే మేలేమీ లేదు

## అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, టి ఎస్, అధ్యక్షులు చేవూరి రాజు




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : వర్గీకరణ జరిగినా మాల, మాదిగ సామాజిక వర్గాలకు ఒనగూరే ప్రయోజం ఎమీ లేదని,అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ అధ్యక్షులు. చెవూరి రాజు స్పష్టం చేశారు. నాంపల్లి లొ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లొ ఆయన మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో మోడీ, రేవంత్ రెడ్డి లు పూర్తి స్థాయిలో ఎస్సి రిజర్వేషన్ లను ఎత్తే సే ప్రమాదం లేకపోలేదని, ప్రైవేటు రంగంలో తమ రిజర్వేషన్ లకోసం దళితులు పోరాడాలిసిన పరిస్థితి ఇప్పుడు ఉందని చెవూరి గుర్తు చేశారు.వర్గీకరణ జరగడానికి ప్రధానంగా మాల జాతి ద్వారా చట్టసబలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, కుల సంఘాలు పెట్టుకుని నాయకత్వ నెరుపుతున్న నాయకులు, మేడావులుగా ముద్ర వేసుకున్న మాల విద్యావంతులు, అధికారుల కారంగానే వర్గీకరణ జరిగిందని చెవూరి రాజా దు య్యబట్టారు. పార్లమెంట్ చేయాలిసిన ఎస్సి వర్గీకరణ ను, సుప్రీం కోర్టు ఎలాచేసిందో అసలు రాజ్యాంగం దేశంలొ అమలులో ఉందా అనే సందేహం ప్రజల కు కలుగుతోందన్నారు. 59కులాలను తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దగా చేసిందని, ఎస్సి ల్లో లేని సంచార జాతులకు ఎస్సి రిజర్వేషన్ ల్లో భాగం ఎలా ఇచ్చారో, చట్ట సభలోని సభ్యులకు తోచక పోవడం వారి దివాళా కోరు విధానానికి నిదర్స నమని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర డిప్యుటీ సి ఎం సహా, మాల ప్రజాప్రతినిధులు నైతిక భాద్యత వహించి రాజీనామాలు చేయాలని చెవూరి డిమాండ్ చేశారు. సిగ్గులేని మాల నాయకులు ఇప్పుడు వారి తలలు ఎక్కడపెట్టుకున్నారో జాతికి చెప్పాలని డిమాండ్ చేశారు.

# నమ్మకం తిరిగి వచ్చింది

## క్రిటికల్ హార్ట్ సర్జరీ తర్వాత హైదరాబాద్ కి చెందిన 72 ఏళ్ల రోగికి ప్రాణాపాయం తప్పింది




హైదరాబాద్, మేజర్ న్యూస్: కార్డియాక్ కేర్ లో ఇది ఒక పురోగతి, తీవ్రమైన అరోటిక్ వాల్వ్ స్టెనోసిస్ మరియు బహుళ ప్రాణాపాయ కారకాలు ఉన్న 72 ఏళ్ల రోగికి కోయడం లేకుండా ట్రాన్స్కాథెటర్ అరోటిక్ వాల్వ్ రీప్లేస్మెంట్ (టిఎవిఆర్) ప్రక్రియ ద్వారా చికిత్స చేశారు. హైదరాబాద్ లోని ప్రఖ్యాత ఆసుపత్రి అయిన సిటిజన్స్ హాస్పిటల్ లో సీనియర్ కన్సల్టెంట్ - ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్ట్ డాక్టర్ సుధీర్ కోగంటి ఆధ్వర్యంలో ఇది నిర్వహించారు. ఈ ప్రక్రియ భారతదేశం అంతటా అడ్వాన్స్డ్ గుండె చికిత్సల అవసరాన్ని హైలైట్ చేస్తుంది. చాలా కాలం నుంచి కాలు వాపెక్కడం, డయాలసిస్ చేయాల్సిన అవసరం ఉన్న కిడ్నీ ఫెయిల్యూర్, గుండె సరిగ్గా పని చేయకపోవడంతో బాధపడుతున్న రోగిని సాధారణ ఓపెన్-హార్ట్ సర్జరీ చేయడం కష్టమని నిర్ణయించారు. ఏదేమైనా, కోయడంతో చేసే సర్జరీ లేకుండా అరోటిక్ వాల్వ్ ను మార్చే టిఎవిఆర్ ప్రక్రియ దీనికి మంచి పరిష్కారాన్ని అందించింది. సర్జరీ చేసిన నాలుగు రోజుల తరువాత, రోగిని డిశ్చార్జ్ కూడా చేశారు, ఆ తర్వాత రెండు నెలల్లో, అతని గుండె, కిడ్నీ పనితీరు చాలా బాగా మెరుగుపడింది. స్ట్రక్చరల్ హార్ట్ వ్యాధులు ప్రధానంగా గుండె నిర్మాణాన్ని ప్రభావితం చేస్తాయి కాబట్టి, అధిక కచ్చితత్వంతో ఎకోకార్డియోగ్రఫీ ద్వారా సులభంగా గుర్తించవచ్చు. 3 డి ఎకోకార్డియోగ్రఫీ, కార్డియాక్ సిటి మరియు కార్డియాక్ ఎంఆర్ఐ వంటి వాటి ద్వారా ఈ పరిస్థితులను గుర్తించడానికి మరియు చికిత్సలను ప్లాన్ చేయడానికి ఇంకాస్త ఎక్కువ సామర్థ్యాన్ని పెంచింది. రోగి ఒకటి లేదా రెండు రోజుల్లో నడుస్తున్నాడు మరియు కేవలం రెండు వారాలలో సాధారణ పనులను తిరిగి ప్రారంభించాడు అని డాక్టర్ కోగంటి చెప్పారు. తరచుగా వారాల పాటు రికవరీ సమయం అవసరమయ్యే సాధారణ సర్జరీకి ఇది పూర్తి విరుద్ధం. టిఎవిఆర్ మనుగడ రేటును మెరుగుపరచడమే కాకుండా గతంలో చికిత్స చేయలేని రోగులకు కూడా మంచి జీవితాన్ని అందిస్తుంది. గుండె జబ్బులపై పెరుగుతున్న అవగాహన, ముందస్తుగా గుర్తించడం మరియు అడ్వాన్స్డ్ డయాగ్నోసిస్ సాధనాలు రోగి ఫలితాలను మెరుగుపరచడంలో కీలకంగా ఉన్నాయి. దశాబ్దం క్రితం, టిఎవిఆర్ వంటి అధునాతన చికిత్సలు ఎక్కువగా మెట్రో నగరాలలో మాత్రమే ఉన్నాయి, కానీ ఇప్పుడు ఈ పరిస్థితి చాలా వరకు మారింది.దేశవ్యాప్తంగా రోగులకు చికిత్సా ఫలితాలను మరింత మెరుగుపరచడానికి, ట్రయల్ టిఎవిఆర్ విధానాలలో ఉపయోగించే వివిధ వాల్వ్ రకాలను అంచనా వేసింది, చికిత్సా వ్యూహాలు, భద్రత మరియు విజయాన్ని పెంచింది.




ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో మహా కుంభ మేళా జరుగుతోంది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి పవిత్ర స్నానం చేశారు. వారి తో పాటు లలితా శర్మ, వర లక్ష్మి శర్మ, లీలావతి, విజయ లక్ష్మి, అనురాధ, నాగ నాథ్, అభినవ్ శర్మ, శ్రీజ, ఇతరులు ఈ అత్యంత పవిత్ర కార్య క్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతా మూర్తి మాట్లాడుతూ అక్కడ ఏర్పాట్లు యోగి ఆదిత్య నాథ్ ప్రభుత్వం మెచ్చికోతగ్గవి అని అన్నారు.
ముషీరాబాద్, మేజర్న్యూస్ :

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**• 96 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే మాధవరం అందజేత • తులం బంగారం ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యేను ప్రశ్నించిన ప్రజలు • కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితం : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్**





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తహిసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో స్వామి ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ చేతుల మీదుగా అల్లాపూర్ డివిజన్‌కు సంబంధించి సుమారు 96 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిదింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్‌పార్టీ తుంగలో తొక్కిందని అన్నారు. లక్షా 116 రూపాలతో పాటు తులం బంగారం ఇస్తానని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు లబ్దిదారులు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలున్నటువంటి నిరుపేద కుటుంబాలు సంతోషపడేలా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టి లబ్దిదారులకు 1,00,116 రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత లక్షా 116 రూపాలయతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలతో ఓట్లు వేయించుకుని ఇప్పుడు ముఖం సాటేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండో సంవత్సరాలు అయినా ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

# 12న సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి

## రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్ పటేల్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మున్నూరుకావులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5000 కోట్ల నిధులు మంజూరు చేయాలని మున్నూరుకావు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నూరుకావులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని అన్నారు. ఈనెల 12వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక శాతం జనాభా కల్గిన మున్నూరుకావులకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాచిగూడలోని మున్నూరుకావు విద్యార్థి వసతి భవనం ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించి మున్నూరుకావులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. మున్నూరుకావుల పేరు చివరన పటేల్ అని ప్రభుత్వం గెజిట్ చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పీటీసీలుగా మున్నూరుకావులకు అధిక స్థానాలు కేటాయించాలని అన్నారు. తెలంగాణలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి మున్నూరుకావు ప్రతినిధులను ఆహ్వానించి సమస్యలపై చర్చించాలని ఆయన కోరారు. కార్యక్రమంలోమున్నూరుకావు సంఘాల ప్రతినిధులు బత్తుల రాములు, అమరం శ్యామ్ కుమార్,వెంపటి సోమన్న, కిష్టంగారి ప్రకాష్. కటికం మహేష్, పుప్పాల ప్రభాకర్, బిలకంటి శ్రీనివాస్, పత్తి అనిల్, రామిని సందీప్, మల్లేష్ ఓయు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్‌లో

# విజేతలను అభినందించిన నగర పోలీస్ కమిషనర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్‌లో హైదరాబాద్ సిటీ పోలీసులు అద్భుతమైన ప్రదర్శనలు చేశారు. ఈసందర్భంగా నగర పోలీసు విభాగానికి చెందిన 236 మంది పోలీసు సిబ్బంది,26 విభాగాల్లో పోటీపడి 9 ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిళ్ళతోపాటు 67 బంగారు,32 రజిత,23 కాంస్య పతకాలను సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం నగర పోలీస్ కమీషనర్,డి.జి. సి.వి. ఆనంద్, ప్రత్యేకంగా విజేతలందరిని అభినందించారు. అనంతరం సి.పి. సి.వి. ఆనంద్ మాట్లాడుతూ పోలీసు విధులను నిర్వహిస్తూనే, క్రీడల్లోకూడ రాణించేందుకు అవసరమైన అంకితభావం,కఠినమైన శిక్షనను గుర్తించేందుకు పోలీస్ స్పోర్ట్స్ మీట్ ఎంతో దోహదం చేసిందన్నారు. ఫైనల్స్‌లో ప్రదర్శించేందుకు ఏలాంటి ఒత్తిడికి లోనైనా అవసరమైన మానసిక ధృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. తన పాఠశాల,కళాశాల సంవత్సరంలో అథ్లెట్‌గా తన సొంత అనుభవాలను ప్రతిబింబిస్తూ,క్రీడలు,క్రమశిక్షణ,జట్టు కృషిని,జీవితంలోని సవాళ్ళను నావిగేట్‌చేసే సామర్థ్యాన్ని ఏలా పెంపొందిస్తాయన్నారు. రాబోయే ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో రాణించేలా క్రీడాకారులను ప్రొత్సహిస్తూ, వారికి పూర్తి పరిపాలనా సహకారం అందిస్తామని ఆయన తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.సి.పి. ఎన్. భాస్కర్,బి. కిష్టయ్య, ఏ.సి.పి. (సి.ఏ.ఆర్. స్పోర్ట్స్ ఆఫీసర్) కిషన్‌రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళా రైతుల కష్టాలను కళ్ళకు కడుతుంది

### డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్: తాను రచించిన విడోస్ ఆఫ్ విదర్భ పుస్తకం మహిళా రైతుల కష్టాలను కళ్ళకు కడుతుందని రచయిత్రి, కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ప్రపంచ పుస్తక ప్రదర్శనలో తన పుస్తకం కూడా ఉండడం గర్వంగా ఉందన్నారు. ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ స్టాల్ 5 వద్ద పుస్తకం పరదర్శితమవుతుం దన్నారు. పుస్తకం గురించి వివరిస్తూ మహిళా రైతులు చాలా దుర్భర స్థితిలో జీవిస్తున్నారన్నారు. వారి దీనగాథలను తన పుస్తకం వివరిస్తుందన్నారు. ముఖ్యంగా రైతు ఆత్మహత్యలు ఉన్న కుటుంబాల్లో రైతుగా మహిళలు పడే కష్టాలు వర్ణణాతీతం అన్నారు. రచన కోసం విస్తృఎత పరిశోధన చేయడానికి సమయం,మద్దతు ఇచ్చిన ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్కు ధన్యవాదాలు తెలియజేశారు. మహిళా రైతు సమస్యల పరిష్కారానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.

# మూడు నాటికల ప్రదర్శన..!



ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న సందేశంతో కళాకారులను ఆదుకునేందుకు, కళలను వర్ధిల్లేలా నాటకప్రదర్శనతో కళాసేవ చేస్తున్నామని నాటక దర్శకుడు మాడుగుల వెంకట కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈనెల 3 నుండి 5వరకు మూడు రోజులు మూడు నాటికలను ప్రదర్శించారు. చైతన్యరథం, జానెడుపొట్టకోసం,ప్రమీలకాపురం–3నాటికలను ప్రదర్శించారు. మాడుగుల వెంకట క్రిష్ణమోహన్ ఈ నాటికల ప్రదర్శనను సమన్వయం చేసారు. ప్రమీలపాత్రలో జి.మనుప్రియ, దేవసేనలు నటించారు. 'జానెడుపొట్టకోసం'లో–మనుప్రియ,'చైతన్యరథం'లో–మనుప్రియ, దేవసేన నటించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సాంస్కృతికశాఖ సౌజన్యంతో ,రాధా ఆర్ట్స్ అసోసియేషన్ 28వ వార్షికోత్సవం నెహ్రూనగర్ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోఈ నాటికలను ప్రదర్శించారు. సంస్థ అధ్యక్షులు ఎంవీ సాయిపవన్, కార్యదర్శి రాఘవమ్మనటీనటులు గోగుసత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, జీ.సత్యనారాయణ, ఐరి రమేశ్‌గౌడ్, ఎంవీ సాయిపవన్, ఎంవీఎస్‌ఫణీందర్ తదితరులు ఈ మూడురోజుల నాటికల్లో నటించి సమ్మోహన పరిచారు.

–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

సూర్య www.suryaa.com
విలేకరులు కావలెను
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, అనుభవం, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
సికింద్రాబాద్, కంటోన్మెంట్, ఉప్పల్, అల్వాల్
అర్హతలు: 30 సం॥ల లోపు వయస్సు కలిగి ఇంటర్ ఉత్తీర్ణులై, స్థానికంగా నివాసం ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సామాజిక సమానత్వం కోసమే కులవర్గీకరణ : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కులవర్గీకరణ చేపట్టి దానిని రాజ్యాంగబద్ధంగా అమలు చేసినప్పుడే సామాజిక సమానత్వం అనేది జరుగుతుందని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. కార్పొరేటర్ కార్యాలయంలో బిజెపి ఆధ్వ ర్యంలో వర్గీకరణకు మద్దతుగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ...వర్గీకరణతోనే ఎస్సీ , బీసీ తదితర అన్ని కులాల వారికి సామాజిక, ఆర్థిక, రాజ కీయ రంగాలలో తగిన న్యాయం జరుగు తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యంలో అందరికీ సమన్యాయం జరగా లనే మంచి ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ దిశగా నిరంతర కృాఎషి చేస్తూ,
ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మంద కృాఎష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి తన సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయ కులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, గడప నవీన్, కరుణశ్రీ ,ఒగ్గు మురళి, సాయిబాబా, రామ కృాఎష్ణ, శ్రీనివాస్ యాదవ్, రాధ, అనిల్, నట రాజ్, అలివేలు, సుజాత, ఝాన్సీ,రమణ, ప్రసాద్ చౌదరి,రేఖ,సంధ్య, సత్యవతి, కృాఎష్ణ, పవన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్యం, దోమల నిర్మూలనపై అవగాహన






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 కార్యక్ర మంలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటి కమీషనర్ జి.రాజు ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో 140 మల్కాజిగిరి డివిజన్ బలరాంనగర్ కాలనీలో 'పారిశుధ్యం, దోమల నిర్మూలన'పై స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ హజరైనారు. ఈ సందర్భం గా కాలనీలో పాదయాత్ర నిర్వహించి, ప్రతి ఇంటిలో ఉన్న పూల కుండీలు, నిరుపయోగంగా ఉన్న కూలర్స్, టైర్లు, చెత్తాచెదారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, నిరుపయోగ వస్తువులు ఇంటిలో ఉంచుకోరాదని యజమానులకు సూచించారు. వీటి వల్ల దోమలు ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుందో వివరించారు. వెంటనే ఎంటమాలజీ సిబ్బందిచే లార్విసైడ్ పిచికారీ చేయిం చారు. సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద శాస్త్రీయ పద్ధతిలో దోమల నిర్మూలనకై చర్యలు తీసుకుంటున్నామని, దోమల ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని తెలిపారు. ఇంటి పరిసరాలలో మాత్రమే దోమల ఉత్పత్తి అధికంగా జరుగుతుందని, అందుకు కాలనీ వాసులు నిరుపయోగమైనటువంటి వస్తువులను తొలగించాలని కోరారు. ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని, ఇవ్వని వారికి రూ.1000 జరిమానతో పాటుగా జీహెచ్ఎంసీ పారిశుధ్య అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ లు బాలమణి, గిరి, ఎంటమాలజిస్టు వనజ, దయానంద్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 2004 నుండి రిటైరైన పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం నిధుల లేమి పేరుతో పెన్షనర్లకు ఇవ్వవలసిన పెన్షనరీ బెనిఫిట్స్‌తో పాటు 5 డిఎ వాయిదాలు చెల్లించకుండానే వాయిదా వేస్తూ వస్తోంది. ముఖ్యంగా మార్చ్ 2004 తర్వాత రిటైరైన పెన్షనర్లకు చెల్లించవలసిన (1) జి.పి.ఎఫ్–తాము ఉద్యోగంలో నుండగా దాచుకున్న సొమ్ము తిరిగి చెల్లించుట (2) తాము చెల్లించిన లైఫ్ ఇన్సూరెన్స్ సొమ్ము (3) రిటైర్‌కాగానే చెల్లించవలసిన గ్రాట్యుటీ (డిసిఆర్‌జి) (4) తాము అమ్ముకున్న పెన్షన్ 40% సమానమైన సొమ్ము (కమ్యూనిటేషన్ మొత్తం) మరియు (5) రిటైరైనప్పుడు తమ ఖాతాలో మిగిలియున్న ఆర్జిత సెలవులకు సమానమైన నగదు మొత్తం ఇవన్నీ తెలంగాణ ప్రభుత్వం మార్చ్ 24 నుండి చెల్లించుట మానివేసింది. రిటైర్ కాగానే తాము పిల్లల పెళ్లిళ్లు, పిల్లలకు ఉద్యోగ ఉపాధికి ఏర్పాటు ఇండ్లు కట్టుకోవటం, కొనుకున్న ఇండ్ల అప్పులను చెల్లించటం ఇలాంటి వాటిని ప్లాన్ చేసుకొనియుంటారు బిల్లులు చేసి, మంజూరు చేసి "టోకెన్లు ఇచ్చి" ఇ–కుబేర్‌కు పంపి పదినెలలకు పైగా నగదు చెల్లించకపోవడం మరీ అన్యాయం. ఒక్కొక్కరికి 40నుండి, 50 లక్షల వరకు రావలసి యుండగా "ఇ–కుబేర్"లో పేరుకుపోవడం వల్ల ఇటు పదినెలలుగా వడ్డీరాదు, అటు అప్పులు చేసిన చోట వాయిదాలు కట్టక వడ్డీ పెరిగి బ్యాంకులు, అప్పిచ్చిన వారి నుండి వత్తిడితో పాటు అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. అనారోగ్యం పాలైన సందర్భంలో ప్రభుత్వం నుండి రావలసిన సొమ్మురాక, ఆరోగ్య కార్డులు పని చేయక పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు అనేక బాధలు పడుతున్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకుంటానని వీడియో తీసి వైరల్ చేసినా పెన్షనర్‌కు గంటల వ్యవధిలో చెల్లించారు. కొందరు పెన్షనర్లు హైకోర్టునుఆ ఆశ్రయించి తమ పక్షాన ఉత్తర్వులు పొందగా 8వారాలలో చెల్లించాలని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. దీనిని చూసి పెన్షనర్లు అందరూ హైకోర్టును ఆశ్రయించే ప్రయత్నం చేస్తూ వేలాది డబ్బు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భేషజాలకు పోకుండా పెన్షనర్లను వారి కుటుంబ సభ్యులను మరింత ఇబ్బందులపాలు చేయకుండా వెంటనే ఇటీవల రిటైరైన పెన్షనర్లందరికి వారికి రావలసిన "పెన్షనరీ బెనిఫిట్స్" చెల్లించాలని కోరుతున్నాము. త్వరలో సానుకూల నిర్ణయం గైకొనాలని సెక్రె టరీ జనరల్ టి. శుభాకర్‌రావు, జెఏసి చైర్మన్ కె.లక్ష్మయ్యలు కోరారు.

# కాపు సంఘం భవనంలో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ःవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని కాపు సంఘం భవనంలో వనస్థలిపురం కాపు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తు తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా దంత, బిపి, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బొగ్గు సురేష్ వారి మెడికల్ సిబ్బంది సహకారంతో జరిగిన ఈ వైద్య శిబిరంలో కాలనీల వాసుల పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని వనస్థలిపురం కాపు సంఘం అధ్యక్షులు ఐ.ఎస్ కోటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం. పున్నయ్య, కోశాధికారి ఎన్. రత్నారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, ఉచిత వైద్య శిబిరంపర్య వేక్షణ కమటి సభ్యులు తోట హనుమంతరావు, వి.వి సత్యనారాయణ, ఎస్. వెంకటేశ్వర్‌రావు, పి. నరసింహ, సిహెచ్ ప్రసాద్, ఎస్. శ్రీనివాసరావు, ఆంజనేయులు, సత్తిబాబు, నరేందర్, సాయికుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని రద్దు చేయాలి

▶▶ 14న రాష్ట్ర వ్యాప్త బంధుకు పిలుపు ▶▶ మాల మహానాడు నేతల వెల్లడి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 14న తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృాఎష్ణ స్వరూప్ అన్నారు. రేవంత్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జేఎన్ రావు , ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్, జయరాజ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలుపరుస్తున్నాడని అన్నారు. ఎస్సీలలో లేని సంచారజాతులకు 1 శాతం రిజర్వేషన్లు కల్పించడం విడ్డూరం అన్నారు. ఈ వర్గీకరణతో 57 ఉపకులాలకు అన్యాయం జరిగిందని చెప్పారు. జాతీయ ఎస్సీ కమిషన్ సంప్రదించకుండా వర్గీకరణ చేయడం రాజకీయ కుట్రలో భాగమని అన్నారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశామని చెప్పారు. కొంతమంది మాల ఎమ్మెల్యేలు, మంత్రి పదవులకు ఆశపడి జాతికి ద్రోహం చేశారని ఆవేదన చెందారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై దండయాత్రకుమాలలు సిద్ధంగా ఉండాలని కోరారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, మాల మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి వర్గీకరణ అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# సౌమ్య హాస్పటల్ ప్రారంభం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు మానవసేవే మాధవ సేవ అనే ధర్మంతో సేవాభావంతో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. అత్యధిక సేవలు, ఆధునిక వసతులతో కూడిన రాంనగర్లోని సౌమ్య హాస్పిటల్ పునర్ ప్రారంభ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై హాస్పటల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంనగర్ పరిసర ప్రాంత ప్రజలకి కాకుండా తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వస్తున్న పేద ప్రజలకు గత నాలుగు దశాబ్దాలుగా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న సౌమ్య హాస్పిటల్ సేవలను ఆయన అభినందించారు. హాస్పటల్ ఎండి డాక్టర్ రాజేశ్వర్ రావు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలను అందించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అతని సతీమణి దివంగత డాక్టర్వరలక్ష్మి పేరు మీద పేదలకు ఉచిత వైద్య సేవలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. అతని ఇద్దరు కుమారులు కుమార్తె కోడలు అందరూ డాక్టర్లు గా వైద్య సేవలు అందించడం హాస్పిటల్ యొక్క ప్రత్యేకత అని ముఠా గోపాల్ పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సౌమ్య హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ సేవా భావంతో తమ హాస్పిటల్ ను కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షాన్ శ్రీనివాస్, డాక్టర్ సాహిత్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్యామ్ సాకర్, డాక్టర్ శ్రీ కీర్తి తోపాటు పలువురు ప్రముఖ వైద్యులు, శ్రీనివాస షాపింగ్ మాల్ యజమాని చెరుపల్లి యాదగిరి పాల్గొన్నారు

## స్వర్ణ యజ్ఞోపవీతం బహుకరించిన న్యాయవాది రేఖ శ్రీనివాస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ కి చెందిన ప్రముఖ న్యాయవాది రేఖ శ్రీనివాస్ శుక్రవారం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంక టేశ్వర స్వామి ఆలయాన్ని దర్శిం చుకున్నారు. స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె, స్వామికి 'స్వర్ణ యజ్ఞోపవీతాన్ని' సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ.బి. రవీంద్ర రెడ్డి తెలిపారు. బంగారు యజ్ఞోపవీతం 49 గ్రాముల 940 మిల్లి గ్రాముల బరువు ఉందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు అభిషేకం, అర్చన చేసి స్వామి వారికి యజ్ఞోపవీతాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ , భక్తులు జోగేశ్వర్ కుమార్, సంజయ్ గుప్తా, కామేశ్వరరావు, రాజ్యలక్ష్మి, దేవి, లావణ్య సుధాకర్, జయశ్రీ సుధారాణి, రేఖ, భాను తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో దండుగుల శశిధర్ ప్రతిభ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ కరాటే పోటీలలో ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థి దండుగుల శశిధర్ తన ప్రతిభను కనబరిచాడు. ఏపీలోని విశాఖపట్నం కేంద్రంగా జరుగుతున్న రెండవ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ హైపర్ కప్ - 2025లో ప్రగతి నగర్ లోని ప్రగతి విద్యానికేతన్ లో 4వ తరగతి చదువుతున్న దండుగుల శశిధర్ ప్రతిభ కనబరిచాడు. అండర్-10 సంవత్సరాల విభాగంలో పోటీపడిన శశిధర్ మూడో స్థానంలో నిలిచి ఔరా అనిపించాడు. నిరుపేద వడ్డెర కులానికి చెందిన శశిధర్ కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెన్సి కరాటే డో నిర్వాహకులువేణు కుమార్ మాస్టర్ శిక్షణలో గత కొన్ని రోజులుగా దండుగుల శశిధర్ శిక్షణ పొందుతున్నాడు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



హయత్నగర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సీఐ వినోద్ కుమార్ వివరాల ప్రకారం.. చాంద్రాయణగుట్ట హఫీజ్ బాబా నగర్ లో నివాసం ఉండే ఎండీ మోసిన్ ఖాన్ (50) ఆటోనగర్లో గ్లాస్ దుకాణం నడిపిస్తున్నాడు. రోజు మాదిరిగానే పనులు ముగించుకొని ఈ నెల 6 న సాయంత్రం ఏడు గంటల సమయంలో తన బైక్ పై ఇంటికి వెళుతుండగా.. సాగర్ రింగ్ రోడ్డు ఫ్లై ఓవర్ వద్ద ప్రమాదం జరిగింది. తలకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి ఎల్బీనగర్ మెడిసిటీ హాస్పిటల్ కు చికిత్స కోసం తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారించారు. మృతుడి కుమారుడు ఎండీ గౌస్ ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ఘనంగా శివ స్వాముల మహా పడి పూజ మహోత్సవం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో సంగమేశ్వరం సేవా సమితి ఆధ్వర్యంలో శివ పడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని శివ పడి మహోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శివ మహా పూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రామరాజు, నాయకులు నల్తూరి కృష్ణ, భీమ్ సింగ్, యువ నాయకులు విష్ణు యాదవ్, హాజీ, గణేష్, స్థానిక నాయకులు, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# సంతాపం : కవాడిగూడ

డివిజన్ బీ జే పీ సీనియర్ నాయకుడు రంగ రాజు గౌడ్ చనిపోవడం దిగ్భ్రాంతి ని కలిగించిందని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. కింది స్థాయి నుండి కష్టపడి నగర నాయకుడిగా ఎదిగిన రాజా గౌడ్ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమైనది అన్నారు.కవాడిగూడ డివిజన్ అలాగే ముషీరాబాద్ నియోజకవర్గం లో బి జె పి బలోపేతం కావడం లో రాజా గౌడ్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. సుమారు 35 సంవత్సరాలుగా రాజా గౌడ్ తో తనకు అనుబంధం ఉందన్నారు. . జాతీయభావాల తో పార్టీ పట్ల అంకితాభావం తో కృషి చేసేవారు. కవాడిగూడ డివిజన్ లో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.- అన్నారు.తాను పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గా ఉన్నపుడు అంబేద్కర్ ఆవాస యోజన పథకం ద్వారా పేదలకు ఇండ్ల పట్టాల కై కృషిచేశారు. అలాంటి సీనియర్ నాయకుడి మరణం పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు ఆయన మరణం జాతీయ భావ సంస్థలకు ప్రత్యేకించి బి జే పీ పార్టీ కి తీరని లోటు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ కష్ట కాలంలో వారి కుటుంబ సభ్యులకి ఆ భగవంతుడు శక్తిని ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు

**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రం అందచేత

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఆర్టీసీ కాలనీ సమీపంలోని కేసీఆర్ బస్తీకి చెందిన ముస్కాన్ బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. బాధితురాలు మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంది. ఆమె దరఖాస్తును పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ 1,50,000 (లక్షన్నర) ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. సంబంధిత ఎల్ ఓసీ పత్రాన్ని శుక్ర వారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందచే శారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు గౌలీకర్ దినేష్, సంతోష్ నాయుడు, నవాబ్ తదితరులు పాల్గొన్నారు



# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నూతన గృహప్రవేశ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ గృహప్రవేశ వేడుకలు, పూజలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అయన నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓక్రెడ్జ్ స్కూల్ విద్యార్థులు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందజేత




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7): మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వం ఉన్నతపాఠశాల విద్యార్థులకు మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో ఓక్రెడ్జ్ స్కూల్ విద్యార్థులు అర్జున్, రిత్విక్, దివాన్ష్‌లు క్రీడలపై అవగాహన కల్పిస్తూ అందరూ కలిసి కట్టుగా ఆడుకోవడానికి క్రికెట్‌కిట్, వాలిబాల్, పుట్‌బాల్, చెస్, క్యార మ్, బ్యాడ్మింటన్ రాకెట్లు పలు క్రీడా సామాగ్రితో పాటు ఒక సైకిల్‌ని అందజేశారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో మండల స్థాయిలో ఉన్నారని, దాంతో పాటు వివిధ టోర్నమెంట్‌లో సాత్వికా నిహారి, హరినాథ్‌రెడ్డి, భరత్, చంద్రమోహన్, రమేష్, దిపికా, జస్వంత్ జాయ్, శివగణేష్, వరుణ్, దణేష్, చంద్రమోహన్, మల్లికా టీమ్, చరణ్ వెంకట్‌రెడ్డి పలు స్థానాలలో గెలచి బహుమతులు గెలుచుకున్నారని పి.టి. మాస్టర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, మాల్యాద్రి నాయుడు, అందెలక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దొలు బాబు, రాఘవేందర్, యాలల కిరణ్, ఆరిఫ్, సుమ నళిని, అన్షు, బిందు, రేఖ, మహేందర్, శ్రీనివాస్ చారి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటనిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్
- కాంగ్రెస్ పాలనలోనే బీసీలకు న్యాయం
- 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం
- సీఎం రేవంత్‌రెడ్డి,భట్టి విక్కమార్క,మహేష్ గౌడ్, పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 07): ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అమలుకు తీర్మాణం చేసినందుకుగాను శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల చిత్రపటాలకు పాలాబిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...భారతదేశ చరిత్రలో ఫిబ్రవరి 5 వ తేది సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ దినంగా నిలచిపోతుందని అన్నారు. బడుగుబలహీన వర్గాలకు ఏపార్టీ చేయలేనంత సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు.




తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేర్చిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్,గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్,సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, బుక్క పాండురంగారెడ్డి,ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ప్రభాకర్, బంటారం శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్, ప్రవీణ్, సల్మాన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.